గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

- కొడుకు మరణంతో ఆగిన తల్లి గుండె
- అరగంట వ్యవధిలో ఇద్దరు కన్నుమూత
- మెదక్ జిల్లా కూచన్‌పల్లిలో హృదయ విదారక ఘటన

నర్సాగౌడ్ (ఫైల్) లక్ష్మి (ఫైల్)

మెదక్ అర్బన్, జనవరి 6 : కన్నకొడుకు మృతిని తట్టుకోలేక ఓ తల్లి గుండె కూడా ఆగింది. అరగంట వ్యవధిలోనే ఇద్దరు మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా హవేళీ ఘనపూర్ మండలంలోని కూచన్‌పల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. కుటుంబీకులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. కూచన్‌పల్లికి చెందిన వీరప్పగారి నర్సాగౌడ్ (39) ఆటోడ్రైవర్. ఇతడికి భార్య, ఇద్దరు పిల్లలు, తల్లి లక్ష్మి(60) ఉన్నారు. శనివారం తెల్లవారుజామున ఛాతిలో నొప్పి వస్తుందని నర్సాగౌడ్ చెప్పడంతో కుటుంబ సభ్యులు దవాఖానకు వెళ్దామని చెప్పారు. కానీ, చిన్న నొప్పే అని తేలిగ్గా తీసుకొని పడుకున్న తర్వాత కొద్దిసేపటికి పిలిస్తే పలకలేదు. కుటుంబ సభ్యులు వెంటనే నర్సాగౌడ్‌ను దవాఖానకు తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న తల్లి దవాఖానకు వెళ్లింది. కొడుకు మృతదేహంపై పడి భోరున విలపించిన ఆమె ఒక్కసారిగా కుప్పకూలింది. వెంటనే వైద్యులు పరిశీలించి లక్ష్మి కూడా మృతి చెందినట్టు తెలిపారు. అరగంట వ్యవధిలో తల్లీకొడుకు మృతి చెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

సతీశ్ ఆత్మహత్యకు కాంగ్రెస్సే కారణం

- ఆటోడ్రైవర్లు ఇంకెంతమంది చావాలి?
- రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు స్పందిస్తుంది?
- సతీశ్ కుటుంబానికి అండగా ఉంటాం
- నేడు మహాధర్నా : టీఏటీయూ

సోమాజిగూడలో ఆటోడ్రైవర్ సతీశ్ కుటుంబసభ్యులను ఓదార్చుతున్న టీఏటీయూ నాయకులు

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 6 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయానికి ఆటో డ్రైవర్లు బలవుతున్నారని తెలంగాణ ఆటో మోటర్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ (టీఏటీయూ) అధ్యక్షుడు వేముల మారయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోల్పోయామనే భయంతో కుటుంబాన్ని ఎలా పోషించాలో తెలియక ఆటో డ్రైవర్ సతీశ్ ఆత్మహత్యకు పాల్పడటానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని ఆయన ఆరోపించారు. ఇంకెంత మంది ఆటో డ్రైవర్లు చనిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందిస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. టీఏటీయూ నాయకులు సోమాజిగూడలో మృతుడు సతీశ్‌గౌడ్ కుటుంబసభ్యులను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ.. ఇటీవల నిర్వహించిన భిక్షాటన చేసిన డబ్బులను వారికి అందిస్తామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో ఆటో డ్రైవర్లు ప్రశాంతంగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో కార్మికులంతా రోడ్డున పడ్డారని అన్నారు. ఆటో డ్రైవర్లమంతా ఎన్ని విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వ పెద్దలు పట్టించుకోవడం లేదని చెప్పారు. అందుకే ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో ఆదివారం ఉదయం 11 గంటలకు చలో హైదరాబాద్-మహా ధర్నాలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కొత్త ఓటు దరఖాస్తులు 7.69 లక్షలు

ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా ప్రకటన

హైదరాబాద్, జనవరి 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఓటరు సవరణకు, నూతన ఓటు నమోదుకు గడువు ముగిసేనాటికి మొత్తంగా 11,99,850 లక్షల దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారంతో దరఖాస్తు గడువు ముగియగా, కొత్తగా ఓటు నమోదుకు 7.69 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఓట్ల తొలగింపునకు 2,90,123, ఓట్ల సవరణకు 1,40,679 దరఖాస్తులు అందా యి. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాల వయసున్న యువతకు ఓటు హక్కు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితా సవరణ చేపట్టింది. దరఖాస్తుల విచారణ అనంతరం తుది జాబితాను ఫిబ్రవరి 8న ప్రకటిస్తారు. ఈ జాబితా ఆధారంగా వచ్చే లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి.

ఓటరు సవరణకు వచ్చిన దరఖాస్తుల వివరాలు

కొత్త ఓటు కోసం దరఖాస్తులు- ఫారం- 6	7,69,048
ఓట్ల తొలగింపునకు దరఖాస్తులు - ఫారం -7	2,90,123
ఓట్ల సవరణ కోసం దరఖాస్తులు - ఫారం -8	1,40,679
మొత్తం	11,99,850

మీరాసాహెబ్ దర్గా ఉర్సును పురస్కరించుకుని జోగులాంబ జిల్లా తుపత్రాలలో నిర్వహించిన జాతీయస్థాయి కుస్తీ పోటీలు హోరాహోరీగా సాగాయి. పోటీల్లో మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీకి చెందిన 32 మంది మల్లయోధులు పాల్గొనగా మహారాష్ట్రకు చెందిన ప్రదీప్ షిండేపై సైఫ్(హైదరాబాద్) గెలుపొందాడు. – అయిజ

హనీటాక్.. నమ్మితే లూటీ!

- రాంగ్‌కాల్ చేసి తేనెపూసిన మాటలు
- స్నేహం పేరిట గిఫ్ట్స్
- ఆనక చక్రవడ్డీతో సహా వసూలు
- దేశంలో భారీ స్థాయిలో 'పిగ్-బచరింగ్' సైబర్ దందా
- నిరుడు 10 వేల కోట్ల మోసం

హైదరాబాద్, జనవరి 6 (నమస్తే తెలంగాణ): తెలియని నంబర్ నుంచి కాల్ చేస్తారు.. పురుషులైతే అమ్మాయిలు, స్త్రీలు అయితే అబ్బాయిలు మాట్లాడుతారు.. ఎవరండీ! అని అడగ్గానే.. అయ్యయ్యో! తెలిసిన వారికి కాల్ చేయబోయి మీకు రాంగ్ కాల్ వచ్చిందని బుజ్జి బుజ్జి మాటలు చెప్తారు. సారీ! అని తియ్యగా మాట్లాడుతారు. మనం ఏమీ అడగకముందే తన ఫ్రెండ్‌కు చెప్పబోయే రూ.లక్షల బిజినెస్ ప్లాన్ చెప్తారు. అదేదో బాగుందని ఆసక్తి చూపామో.. నిండా మోసపోయినట్టే. ముందు ఒక బిజినెస్ ఐడియా చెప్తారు. తాను సులువుగా రూ.కోట్లు సంపాదించానని వివరిస్తారు. తాను చాలా బిజీ అన్నట్టు కాల్ కట్ చేసి, కొన్ని రోజులకు బిజినెస్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు వాట్సాప్ చేస్తారు. మళ్లీ కాల్ చేసి ఆప్యాయంగా మాట్లాడుతూ ఐడియా నచ్చితే రంగంలోకి దిగాలని భరోసా ఇస్తారు. సోషల్ మీడియా నకిలీ ప్రొఫైళ్ల లింక్‌లు పంపి చెక్ చేసుకోవాలని నమ్మిస్తారు. నమ్మితే ఖతం. నిట్టనిలువునా ముంచేస్తారు. దీన్నే 'పిగ్-బచరింగ్' అంటారు. దీనర్థం.. వధించేముందు పందిని కొవ్వు పట్టేలా మేపటం. మన భాషలో చెప్పాలంటే.. బలిచ్చే ముందు పొట్టేళ్లను కొవ్వు పట్టేలా మేపటం అన్నమాట. ఇలాంటి మోసాలతో దేశవ్యాప్తంగా నిరుడు రూ.10 వేల కోట్లు సైబర్ నేరగాళ్లు దండుకున్నట్టు అంచనా. నిరుడు నమోదైన అన్ని సైబర్ నేరాల్లో పిగ్ బచరింగ్ వాటా 56 శాతం.

ఎలా నమ్మిస్తారంటే..

బాధితుల ఎంపిక దగ్గర్నుంచి, వారు ఎక్కడ పని చేస్తున్నారు? వారి ఇష్టాలు, అయిష్టాలపై, సోషల్ మీడియా అకౌంట్స్ అధ్యయనం చేసిన తర్వాతే టార్గెట్ చేయటం ఈ కొత్త స్కామ్‌లో ప్రధాన అంశం. మనతో మాట్లాడే వ్యక్తి ఎవరో మనకు తెలియకపోయినా.. మన ఇష్టాలు, మన ఆలోచనలకు తగ్గట్లుగా మాట్లాడటం ప్రారంభిస్తే.. వారిపై తెలియని నమ్మకం కుదురుతుందనేది సైబర్ నేరగాళ్ల ప్రాథమిక సూత్రం. రాంగ్‌కాల్‌తో మొదలై.. బిజినెస్ ఐడియా, ఇన్వెస్ట్‌మెంట్, పార్ట్‌టైమ్ జాబ్, ఫ్రెండ్‌షిప్, గిఫ్టులు అంటూ సైబర్ మోసగాళ్లు మాటలు చెప్తారు. మోసగాళ్లు అని తెలిసే లోపు సర్వం దోచేస్తారు.

ఈ జాగ్రత్తలు పాటించండి

- ఆన్‌లైన్‌లో వచ్చే లాటరీలు, కూపన్లతో ధనవంతులు అవ్వరు. కష్టపడితేనే డబ్బు సంపాదించగలమనే విషయాన్ని గుర్తించాలి. సులువుగా వచ్చే డబ్బు కోసం అత్యాశకు పోతే తీవ్రంగా నష్టపోతారు.
- అపరిచితుల నుంచి వచ్చే కాల్స్, వాట్సాప్ మెసేజ్‌లు, ఎస్ఎంఎస్‌లకు స్పందించకండి.
- తెలియని నంబర్ల నుంచి రాంగ్ కాల్స్ వస్తే తక్షణమే కట్ చేయండి.
- ఆధార్, బ్యాంక్ వివరాలు చెప్పొద్దు.
- క్రిప్టో ట్రేడింగ్‌లో పెట్టుబడి, పార్ట్‌టైమ్ జాబ్, ఇంట్లో కూర్చోని సంపాదించొచ్చు, రివ్యూలు ఇస్తే చాలు.. వంటి వాటిని ఎవరైనా మీతో మాట్లాడుతున్నారంటే మిమ్మల్ని మోసం చేస్తున్నారని గ్రహించాలి.

పిగ్-బచెరింగ్.. చైనా నెట్‌వర్క్

ఇటీవల మోసపోయిన బాధితుల ప్రొఫైల్స్ విశ్లేషిస్తే దేశవ్యాప్తంగా ఈ స్కామ్ చాపకింద నీరులా విస్తరిస్తున్నది. ఈ క్రమంలో పిగ్-బచ్చెరింగ్‌కు పాల్పడుతున్న 18 మంది సైబర్ నేరగాళ్లను గుర్తించి అరెస్టు చేశాం. వారిని విచారించగా ముంబై, అహ్మదాబాద్, ఢిల్లీ, హైదరాబాద్‌లో ఉన్న సైబర్ లింక్‌లు వెలుగులోకి వచ్చాయి. వాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేయగా చైనా నుంచి ఈ నెట్‌వర్క్ నిర్వహిస్తున్నట్టు గుర్తించాం. మన దేశంలో ఆయా రాష్ట్రాలకు చెందిన వారిని సైబర్ నేరగాళ్లు భారీగా రిక్రూట్‌మెంట్ చేసుకున్నట్టు తెలిసింది. రాంగ్ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి. – ఏడీజీ శిఖాగోయల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్

ఇంటి కరెంట్ బిల్లు 2,78,500



మల్లికార్జునకు వచ్చిన కరెంట్ బిల్లు మొత్తం

రాజోళి, జనవరి 6 : విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం కారణంగా చేనేత కార్మికుడి ఇంటికి రూ.2.78 లక్షల కరెంట్ బిల్లు వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. జోగులాంబ గద్వాల జిల్లా రాజోళి మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు మల్లికార్జున 2022 ఏప్రిల్ నెలలో కొత్త మీటర్ తీసుకోగా మే నెలలో రూ.85, జూన్‌లో రూ.75 బిల్లు వచ్చింది. వాటిని అప్పుడే చెల్లించాడు. ఆ తరువాత జూలైలో ఏకంగా రూ.35 వేల బిల్లు వచ్చింది. ఇదేమిటని బాధితుడు ప్రశ్నించగా సాంకేతిక కారణాల వల్ల అలా వచ్చిందని, క్లియర్ చేస్తామని అధికారులు చెప్పడంతో బిల్లు కట్టలేదు. నాటి నుంచి నేటి వరకు నెలనెలా బిల్లు పెరుగుతూనే ఉన్నది. ఈనెలలో అధికారులు కరెంట్ బిల్లు నమోదు చేయగా ఏకంగా రూ.2,78,500 బిల్లు రావడంతో బాధితుడు కంగుతిన్నాడు. బిల్లు ఇవ్వమంటే అధికారులు ఇవ్వడం లేదు. ఈ విషయమై విద్యుత్తు అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని, 8 నెలలకు రూ.250 చొప్పున రూ.2 వేలు కట్టించుకున్నట్టు మల్లికార్జున తెలిపాడు. మీటర్ మార్చాలని కోరగా.. 'మహబూబ్‌నగర్‌కు వెళ్లి నువ్వే మార్చుకోవాలి.. మేము రాకూడదు..' అని సమాధానమిస్తున్నారని చెప్పాడు. ఈ విషయమై అధికారులను వివరణ కోరగా.. సాంకేతిక లోపాలతో బిల్లు అలా వస్తుందని, ఉన్నతాధికారులకు సమాచారం అందించి పరిష్కరిస్తామని తెలిపారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటి
(ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ & ఎడ్యుకేషన్)
(పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ క్రింద పని చేస్తున్న ఒక స్వయం ప్రతిపత్తి గల సంస్థ, భారత ప్రభుత్వం)
దూలపల్లి, కొంపల్లి S.O., హైదరాబాద్-500 100, ఫోన్: 040-66309500.
ఫ్యాక్స్: 040-66309521, ఇ-మెయిల్: director_ifb@icfre.org, వెబ్‌సైట్: http://ifb.icfre.gov.in

No.1-241/IFB/AICRP-JPF/FA/2023-2024/1809 తేది: 04 జనవరి, 2024

వాక్-ఇన్-ఇంటర్వ్యూ

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ (IFB), దూలపల్లి, కొంపల్లి (S.O), హైదరాబాద్, తెలంగాణ-500 100లో రీసెర్చ్ ప్రాజెక్ట్ కొరకు జూనియర్ రీసెర్చ్ ఫెలోస్ (JRF)/జూనియర్ ప్రాజెక్ట్ ఫెలోస్ (JPFs) పొజిషన్స్ కొరకు 22 జనవరి, 2024న వాక్-ఇన్-ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి. ప్రకటన వివరాలు IFB వెబ్‌సైట్ (http://ifb.icfre.org & www.icfre.org)లో లభిస్తాయి. ఆసక్తిగల మరియు అర్హతగల అభ్యర్థులు దిగువ పొజిషన్స్ కొరకు వాక్-ఇన్-ఇంటర్వ్యూకి హాజరు కావలసిందిగా కోరబడుతున్నారు.
వాక్-ఇన్-ఇంటర్వ్యూ షెడ్యూల్ దిగువ వివరించబడినది:-

క్రమ సంఖ్య	పొజిషన్ పేరు	పోస్టుల సంఖ్య	ఇంటర్వ్యూ తేది
1.	జూనియర్ రీసెర్చ్ ఫెలో (JRF)/జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో (JPF)	02 నెం.లు	22.01.2024

సం/- డైరెక్టర్

మరిన్ని వార్తలకు www.ntnews.com చూడండి

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
Konala Bhagyalakshmi Reddy, M.A.
President: Telangana Marriage Links.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439
రెడ్డి స్పెషల్

వధువు కావలెను	వరుడు కావలెను
★రెడ్డి:28 Yrs, 5'10", B .Tech, (BITS PILANI), Software, 22L P/A, 20 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888	★రెడ్డి:29 Yrs, 5'4", B.Tech, (IIT) MS, USA, Software, H1-B, 150K PA, 5 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888
★రెడ్డి:31 Yrs, 5'7", B.Tech, MS. Software, USA, 120K P/A, 40 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599	★రెడ్డి:26 Yrs, 5'7", MBBS, PG, Doctor, Preparing for DM, 20 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
★రెడ్డి:30 Yrs, 6 Ft, B.Tech, MS, Software, USA, 300K P/A, H1-B 20 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229	★రెడ్డి:30 Yrs, 5'5", M.Tech, Software Engg, 16L P/A గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
★రెడ్డి:28 Yrs, 5'6", MBBS, MD, Doctor, 2 L P/M గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 7207930999	★రెడ్డి:26 Yrs, 5'5", M.Tech, (IIIT), Software, 8L P/A. 5 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి:32 Yrs, 6 Ft, BE, MAB, Software, USA, 246K P/A గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9248064777	★రెడ్డి:28 Yrs, 5'5", B.Tech, MBA, MS, Software, CANADA 100K P/A, 4 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777
★రెడ్డి:29 Yrs, 6 Ft, B.Tech, Deupty Manager, 18 L P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888	★రెడ్డి:27 Yrs, 5'4", B.E, MBA, (IIM), Manager, 30 L P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888
★రెడ్డి:28 Yrs, 5'9", CA, Charted Accountant, Hyd, 1.50 L P/M గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9030315599	★రెడ్డి:25 Yrs, 5'3", B.Tech, Sr. Software, 22L P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
★రెడ్డి:29 Yrs, 5'9", B.Tech, Sr. Software, Hyd, 24 L P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229	★రెడ్డి:30 Yrs, 5'3", CA, Central Govt. Job,Hyd, 1.50 L P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
★రెడ్డి:30 Yrs, 5'8", B.Tech, MS, Software, USA, 125K PA, H1-B, 15 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999	★రెడ్డి:28 Yrs, 5'4", B.Tech, Data Engg. Hyd, 20 L P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి:30 Yrs, 5'8", B.Tech, MS, SWE, USA, 250K PA, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777	★రెడ్డి:30 Yrs, 5'4", MBBS PG, Govt. Doctor, 2L P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

కళ్యాణ వేదికలు

★T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

★గౌడ వివాహ వేదిక: For all Casts. Contact Personally. Ph: Ashok Goud - 8309610858, Anjaiah Goud - 9985509147

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/- 9848077857

ప్రెస్టిజ్ న్యూ ఇయర్ బోనాంజా

ఈ న్యూ ఇయర్ కి ప్రెస్టిజ్ వారి విప్లవాత్మక ప్రొడక్ట్స్ ని ఇంటికి తీసుకురండి.

*ఈ ఆఫర్ డిసెంబరు 23, 2023 నుండి జనవరి 28, 2024 వరకు మాత్రమే.

Prestige

Karimnagar: Mankamma Photo, Ph: 8008797047; Vavilapally, Ph: 7032307451; Siddipet: Beside Srinivasa Theatre, Hyderabad Road, Ph: 9700003187; Mancherial: Near New Bus Stand, Ph: 9866045646.
Karimnagar: Supreme Kitchen Mart, Ph: 9989455571; Supreme Enterprises Ph: 9989455571; Anjaiah Malayala, Ph: 0878-2231072, 9948031072; Venkateshwara Shopping Centre, Ph: 9949443815; R Kisslah Home Appliances, Ph: 9949030588; Ravindra Metal Merchant, Ph: 9849540801; Mankeshwara Steel, Ph: 9989160713; Malyala Ajay Metal, Ph: 9000903903; Godavarikhani: Sainath Home Needs, Ph: 9032558888; Jagityal: Gajanand Steel, Ph: 9014790960; Sri Padmaja Enterprises, Ph: 9989211109; Srivenkateswara Steel, Ph: 924/295051; Sumitha Furniture, Ph: 8555802418; Kerala: Sri Satya Sai Steel, Ph: 9849600060; Laxmi Priya Steel, Ph: 9502145919; Anand Shopping Centre, Ph: 9700311666, Mayali Sumbari Prabhakar Metal, Ph: 9440070504, Anand Shopping Centre, Ph: 8500305100, Sumbari Chinnaiah, Ph: 9848013870, Peddapally: Shankar Enterprises, Ph: 9701677634, Sri Venkateswara Stainless Steel, Ph: 9849009874, Sircilla: Tirumala Electronics, Ph: 9553344755, Subhash Electronics, Ph: 9849773376, Vemulawada: S.N. Metal, Ph: 9014712215; Rudrangi: Padmaja Super Market, Ph: 9916503610; Keshavapatnam: Mahalaxmi Steel Ph: 7013304915; Siddipet: Sri Venkataramana Metal, Ph:9989660098;